క్లుప్తంగా

చిత్తడి నేలలను సంరక్షించాలి



కోస్గి: మండలంలోని ముశ్రీఫా జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రపంచ చిత్తడి నేలల సంరక్షణ దినాన్ని పురస్కరించుకొని గురువారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు మల్లేశం విద్యార్థులకు చిత్తడి నేలల స్వభావం, పంటల సాగు విధానం తదితర అంశాలను వివరిస్తూ విద్యార్థులతో కలిసి క్షేత్ర స్థాయిలో చిత్తడి నేలల్లో వేసిన పంటలను పరిశీలించారు. అనంతరం చిత్తడి నేలలను కాపాడుకుందామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

5న మూత్రపిండాల వైద్య శిబిరం



నారాయణపేట టౌన్: జిల్లా కేంద్రంలోని గీతా ఆస్పత్రి ఆధ్వర్యంలో ఈ నెల 5న ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆ ఆస్పత్రిలో మూత్రపిండాల మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రముఖ శాస్త్ర చికిత్స వైద్య నిపుణులు గీత విశ్వనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరం సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కిడ్నీ వైద్య నిపుణురాలు నెఫ్రాలాజిస్ట్ వాఖియా సుల్తానా పరీక్షలు చేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ త్వసిప్, భారత్, శాంతసోని, నర్మద పాల్గొన్నారు.

నాణ్యతతో పనులు చేపట్టాలి



మరికల్: మండలంలోని ఎలిగండ్లలో జెడ్పీటీసీ నిధులతో చేపట్టిన పాఠశాల భవన పనులు నాణ్యతతో చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, ఓబీసీ జిల్లా మోర్చా ఉపాధ్యక్షుడు శ్రీరామ్‌లు అన్నారు. గురువారం గ్రామంలో జరుగుతున్న పాఠశాల భవన నిర్మాణ పనులను వారు పరిశీలించారు. కార్యక్రమంలో వేణు, రమేష్, రాము పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం

నారాయణపేట టౌన్: పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తున్నామని మున్సిపల్ కమిషనర్ సునీత అన్నారు. జిల్లా కేంద్రంలోని ధూల్‌పేట సరస్వతీ శిశు మందిర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురువారం మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి రోజు చెత్త బయట వేయొద్దని, తడి,పొడి చెత్తను వేర్వురుగా చేసి మున్సిపల్ చెత్తవాహనంలో వేయాలని కోరారు. కార్యక్రమంలో ఆచార్య, మాతాజీల బృందం పాల్గొన్నారు.

విద్యార్థులు సేవాభావంతో మెలగాలి



అమరచింత: ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని ఎస్ఐ శివనాగేశ్వరనాయుడు అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులలో ఎంపిక చేసిన 40 మందికి స్పోర్ట్స్ మెటీరియల్‌తో పాటు పోలీసు యూనిఫాంలను గురువారం అందించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఎస్‌పీసీ ద్వార విద్యార్థులకు సేవా కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం బలరాముడు తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం కొనసాగించాలి

అమరచింత: ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు పర్చేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా కోశాధికారి ఎండీ గౌస్ అన్నారు. ఎంపీడీఓ కార్యాలయం ఆవరణంలో గురువారం సీపీఎస్ నూతన క్యాలెండర్‌ను ఎంపీడీఓ జ్యోతి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆసంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీపీఎస్‌ను అమలు పర్చాలని కోరారు. కార్యక్రమంలో రమేష్, రాకేష్, కిరణ్, బాలుకుమార్,పాల్గొన్నారు.

ద్వాదశ జ్యోతిర్లింగాల మహాపూజ

మాగనూర్: మండలంలోని కొత్తపల్లిలోని వీరాంజనేయ స్వామి ఆలయంలో ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజను గురువారం శివమాలధారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని పంచామృతాలతో అభిషేకించి అర్చనలు చేశారు. సుదూర ప్రాంతాల నుంచి శివమాలధారులు హాజరై జ్యోతిర్లింగల దర్శనం చేసుకొని మొక్కులు సమర్పించుకున్నారు. దీంతో గ్రామం మొత్తం శివనామస్మరణతో మార్మోగింది. కార్యక్రమంలో సర్పంచ్ తిమ్మప్ప, ఉపసర్పంచ్ అంజమ్మ, ఎంపీటీసీ బంగి లక్ష్మి, సింగిల్‌విండో చైర్మన్ వెంకట్ రెడ్డి, గురుస్వాములు శ్రీప్రభు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని గుడిగండ్లలో గురువారం శివుడి మహాపడి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భజన కార్యక్రమంతో పాటుగా మహాయాగం, మెట్ల పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వాములు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తప్పకుండా దైవభక్తి కలిగి ఉండాలని ఆ పరమశివుడి కృప కలిగి ఉండాలని కోరారు. గ్రామం మొత్తం శివనామస్మరణతో మార్మోగిపోయింది. మండలంతో పాటు, వివిధ గ్రామాల శివదీక్షాధారులు 350 మందికి పైగా పూజలో పాల్గొన్నారు.



అమ్మిరెడ్డిపల్లి శివపూజలో పాల్గొన్న భక్తులు

నారాయణపేట రూరల్ : మండలంలోని అమ్మిరెడ్డిపల్లిలో గురువారం శివపూజ నిర్వహించారు. జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన శివమాలధారులు మెట్లపూజ, స్వామివారి విగ్రహానికి పంచామృతాభిషేకం, బిల్వార్చన, పూష్పాలంకరణ, మహామంగళహారతి నిర్వహించి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ బాలు ఫ్యాన్స్ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భక్తిగీతాలు ఆకట్టుకున్నాయి. అనంతరం స్వాములకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వప్న, వెంకట్రామారెడ్డి, మాజీ ఎంపీపీ లక్ష్మి, జైపాల్‌రెడ్డి, గురుస్వాములు, నాయకులు, పట్టణ వాసులు పాల్గొన్నారు.



కొత్తపల్లిలో జ్యోతిర్లింగాల మహాపడి పూజ నిర్వహిస్తున్న శివమాలధారులు



గుడిగండ్లలో..

ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పంచమ సిద్ధలింగమహాస్వామి

మాగనూర్: సమాజంలో ప్రతి ఒక్కరూ భక్తిమార్గంలో నడవాలని నేరడగంలోని శ్రీ పశ్చిమాద్రి సంస్థాన విరక్త పీఠాధిపతి శ్రీ పంచమ సిద్ధలింగ మహాస్వామి అన్నారు. గురువారం ఆయన మఠంలో వీరశైవ నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీరశైవ సమాజం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వాహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మనం చేసే ప్రతి పనిలో దైవాన్ని స్మరిస్తూ ముందడుగు వేస్తే విజయం సిద్ధిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో వీరశైవ సమాజ సంఘం నాయకులు ప్రభులింగ మహాస్వామి, శివరాజ్‌పాటిల్, మల్లికార్జునస్వామి, గురుప్రసాద్, బస్సనగౌడ, విరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి డిజిటల్ నంబర్లు

నారాయణపేట టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఇంటికి డిజిటల్ ఇంటి నంబర్లు బిగిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సునీత తెలిపారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు గురువారం వరకు 8000 డిజిటల్ నంబర్లు బిగించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ యూసుఫ్, అధికారులు ప్రదీప్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.



డిజిటల్ ఇంటి నంబర్ ఏర్పాటు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

పాల సేకరణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న పశువైద్యాధికారి రాఘువేందర్‌గౌడ్

మద్దూరు: మండలంలోని రెనివట్లలో విజయడెయిరీ పాల సేకరణపై గురువారం గ్రామంలోని పాడి రైతులకు పశువైద్యాధికారి రాఘవేందర్‌గౌడ్ అవగాహన కల్పించారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన విజయడెయిరీ పాలు పోస్తే లీటరు పాలకు రూ.41 అందిస్తున్నారని, అలాగే దాణపై రూ. 300 వరకు సబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు. గ్రామంలోని పాడి రైతులందరూ పాల సేకరణకు సహకరిస్తే గ్రామంలో పాల కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో విజయడైరీ సిబ్బంది, గోపాలమిత్ర సూపర్‌వైజర్ విజయ్, గోపాలమిత్ర వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్ పత్రాలు దహనం



బడ్జెట్ పత్రాలను దహనం చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణ యాదవ్

నారాయణపేట టౌన్: తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో బడ్జెట్ ప్రతాలను దహనం చేశారు. ఈ సందర్భంగా గురువారం సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, అధ్యక్షుడు బాలప్ప మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో రైతులకు సబ్సిడీలపై కోత విధించడం సరికాదన్నారు. గత బడ్జెట్‌లో ఉపాధి హామీకి రూ.89 వేల కోట్ల కేటాయిస్తే ప్రస్తుతం రూ.60 వేల కోట్ల నిధులు కేటాయించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శివకుమార్, వెంకటేష్, రాములు, మన్యం, మల్లేష్, గోవింద్, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ శ్రమజీవులకు మేలు జరగదని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.కృష్ణ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ కార్యాయలంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కమిటీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ అందరికి నష్టం జరిగేలా ఉందని విమర్శించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి సూర్యం, ఉపాధ్యక్షులు ఎస్ఎల్ పద్మ, అన్వేష్, సహాయ కార్యదర్శి రామయ్య, వెంటటేశ్, కిరణ్, నరసింహులు పాల్గొన్నారు.

బడ్జెట్ కేటాయింపుల్లో బీసీలకు అన్యాయం

మక్తల్: బడ్జెట్ కేటాయింపుల్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని బీసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ అన్నారు. గురువారం ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ కుల గణన జరిపి చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ బీసీ అయిన కష్టాలు తీరడం లేదన్నారు. దేశంలో 70 శాతం బీసీలు ఉన్న 2000 వేల కోట్ల లోపు బడ్జెట్ కేటాయించడం యావత్ బీసీ జాతికి తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు బాలరాజు యాదవ్, రమేష్, వెంకటేష్, కృష్ణయాదవ్, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మక్తల్: పదో తరగతి విద్యార్థులకు ఫిబ్రవరి 5వ తేదీన పూసల్‌పహాడ్‌లో టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు పరీక్ష నిర్వాహకుడు శేర్ కృష్ణారెడ్డి తెలిపారు. గురువారం ఆయన పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు భాస్కర్‌తో కలిసి మాట్లాడుతూ.. 20ఏళ్లుగా విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీయడం కోసం ఈ ప్రయత్నం కొనసాగుతుందన్నారు. పరీక్ష ఫలితాలను స్కానర్‌తో తీయించి ప్రతి సబ్జెక్టులో ఎన్ని మార్కులు సాధించారు తెలియజేస్తామన్నారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు నగదు, మెమొంటోలను అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ పరీక్షను పదో తరగతి విద్యార్థులు సద్వినియోగ పర్చుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు నెంబరు94403 35344 సంప్రదించాలని కోరారు.

ఘనంగా ఎల్లమ్మ బండారు



నర్వ: మండలంలోని లక్కర్‌దొడ్డిలో గురువారం ఎల్లమ్మ బండారు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కురుమలు ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎల్లమ్మ అమ్మవారికి బండారు (పసుపు) సమర్పించి ఒకరిపై ఒకరు చల్లుకున్నారు. ఈ బండారు ఉత్సవాలను బీజేపీ రాష్ట్ర నాయకుడు మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి హాజరై ఎల్లమ్మతల్లిని దర్శించుకున్నారు. ఉత్సవాలకు విచ్చేసిన జలంధర్‌రెడ్డిని నిర్వాహకులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు వావిళ్ల రవికుమార్‌రెడ్డి, నాయకులు రైచూర్ శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

విలేకరులపై దాడి హేయమైన చర్య



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

మద్దూరు: విలేకరులపై దాడి చేసిన వారిపై విచారణ లేకుండా దోషులుగా గుర్తించి పీడీ యాక్ట్ నమోదు చేయాలని మండల జర్నలిస్టుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని మెత్కూర్ మండల జర్నలిస్టు గిరి ఇంటిపై మున్సిపల్ చైర్మన్ భర్త దాడి చేయడాన్ని నిరసిస్తూ మండల జర్నలిస్టులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటయ్య మద్దతు పలికారు. సమాజాభివృద్ధి కోసం పాటు పడుతున్న జర్నలిస్టులపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ఏ పార్టీ చెందిన వారైనా ఇలాంటి సంఘటనలు పాల్పడితే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం తహసీల్దార్ రవికి దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రింట్, అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు బస్వరాజ్, అంజయ్య, వెణుగోపాల్, విజయల్, షఫీ, శ్రీనివాస్‌గౌడ్, సాయిలు, పవన్‌కుమార్ రెడ్డి, సంతోష్, మధు, నురోద్దీన్, అథిక్, తదితరులు పాల్గొన్నారు.

ఈసీజీ మిషన్ బహూకరణ



ఈసీజీ మిషన్‌ను బహూకరిస్తున లయన్ సభ్యులు

నారాయణపేట రూరల్: పట్టణంలోని పాతబస్టాండ్ ఏరియాలో నిర్వహిస్తున్న సాయి ఆస్పత్రికి గురువారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నూతన టెక్నాలజీతో కూడిన రూ.70 వేలు విలువ చేసే ఈసీజీ మిషన్‌ను బహూకరించారు. వైద్యులు డాక్టర్ కార్తిక్ పేదలకు అందిస్తున్న సేవలను గుర్తించి మిషన్ అందిస్తున్నట్లు లయన్ గవర్నర్ హరినారాయణబట్టడ్ తెలిపారు. హార్ట్ అండ్ ఐట్రాస్ చైర్మన్ బీవీ బన్సీల్ తన సొంత నిధులతో మొత్తం 320 మిషన్లు అందించారని, ఇందులో భాగంగా నారాయణపేటకు కేటాయించిన మిషన్‌ను పంపిణీ చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు మొల్గాన్‌జనార్దన్, రవికుమార్‌గౌడ్, ఆత్మారాం, గందె ఉమాకాంత్, సదానంద్‌చారీ, బాలాజీ, కాంబ్లి పాల్గొన్నారు.

మురుగు నిల్వతో ఇబ్బందులు

మాగనూర్: మండల కేంద్రంలోని ఎన్‌హెచ్–167 పక్కన 10వ వార్డులో ఉన్న డ్రెయినేజీలో మురుగు నిలిచి దుర్గంధం వస్తుందని కాలనీవాసులు వాపోతున్నారు. 10వ వార్డు నుంచి వచ్చే మురుగు గతంలో డ్రెయినేజీ నుంచి పెద్దవాగు వైపు పారేది. అయితే ప్రస్తుతం రోడ్డు విస్తీర్ణ పనులు జరుగుతుండటంతో రోడ్డుకు ఇరువైపులా అండర్‌గ్రౌండ్ నిర్మాణం చేపట్టారు. అది కాస్తా ఎత్తులో నిర్మించడంతో మురుగు ఎటూ వెళ్లకుండా ఇళ్ల మధ్యలో నిల్వ ఉంటుంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దోమలు, ఈగలు వృద్ధి చెందడంతో పాటు పందులు స్వైరవిహారం చేస్తుండటంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. పంచాయతీ సిబ్బంది అప్పుడప్పుడు కొంత పనులు చేసి చేతులు దులుపుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మురుగు నిల్వ ఉండకుండా అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణం చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.



ఇళ్ల మధ్య నిలిచిన మురుగు

బీజేపీ బలోపేతానికి గ్రామ కమిటీలు



కమిటీలు ఏర్పాటు చేస్తున్న నాయకులు

నర్వ: రానున్న ఎన్నికల్లో బీజేపీని విజయం దిశగా నడిపించేందుకు మండల వ్యాప్తంగా గ్రామ, బూత్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు బీజేపీ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి తెలిపారు. గురువారం పెద్దకడ్మూర్‌లో 240, 241, 242 బూత్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 240 బూత్ కమిటీ అధ్యక్షుడిగా వడ్లగేరి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గోవు మాసన్న, ఉపాధ్యక్షులుగా దేవేందర్, వడ్లగేరి శివారెడ్డి, సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా చాకలి అనిల్, 241 బూత్ కమిటీ అధ్యక్షుడిగా బండారి ఆనంద్, ప్రధానకార్యదర్శి ఆంజనేయులు, ఉపాధ్యక్షుడిగా ఎండీ ఖాజా, సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా అమరచింత లక్ష్మణ్, 242 బూత్ కమిటీ అధ్యక్షుడిగా అంజనేయులు, ప్రధానకార్యదర్శిగా దౌలత్‌ఖాన్, ఉపాధ్యక్షులుగా దాస్, రవి, సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా రాఘవేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్‌రెడ్డి, జిల్లా కిసాన్‌మోర్చ కార్యదర్శి అయ్యన్న, బీజేవైఎం మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి వెంకటేష్, నరేష్ రెడ్డి, సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలేపల్లి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

కోస్గి: మండలంలోని పోలేపల్లి ఎల్లమ్మ దేవత బ్రహ్మోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను గురువారం కొడంగల్‌లోని క్యాంపు కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ నెల 9నుంచి ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేష్, ఈఓ రాజేందర్‌రెడ్డి తెలపారు. ఈ ఉత్సవాలకు చుట్టు పక్కల గ్రామాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరవుతారని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే ఆలయ కమిటీ ప్రతినిధులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ రామకృష్ణారెడ్డి, ఎల్లమ్మ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బుగ్గప్ప తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి తదితరులు

జెడ్పీటీసీ దిష్టిబొమ్మ దహనం

నారాయణపేట రూరల్: ఏబీవీపీ కార్యకర్తలను కాలుతో తన్నిన సిరిసిల్లా జిల్లాకు చెందిన జెడ్పీటీసీ వేణు దిష్టిబొమ్మను దహనం చేశారు. గురువారం పట్టణంలోని ప్రధాన రహదారి వెంట ఆయన దిష్టిబొమ్మతో ఏబీవీపీ కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి సత్యనారాయణచౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు ఇంతియాజ్ మాట్లాడుతూ విద్యార్థి సంఘం నాయకులను చులకనగా చూడటం సరికాదని, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు అహంకారంతో వీడాలని లేని పక్షంలో తగని బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిపు బకాయిలు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో గంగాధర్, వెంకటరమణ, వివేకానందరెడ్డి, వీరేష్ పాల్గొన్నారు.



జెడ్పీటీసీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

భక్తిశ్రద్ధలతో పల్లకీ సేవ

మరికల్: మండలంలోని ఎక్లాస్‌పూర్ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం పల్లకీసేవ నిర్వహించారు. అంతకు ముందు ఆలయంలో పంచామృత అభిషేకం, గణపతి, నవగ్రహ హోమాలు చేశారు. అనంతరం భక్తుల కోలాహలం మధ్య స్వామి వారిని ఊరేగించారు. కార్యక్రమంలో పూజారి శివకుమార్, నరసింహస్వామి, ఆశప్ప, మోహన్, కృష్ణయ్య, వెంకటేష్, రాములమ్మ, సిద్దమ్మ, అశ్విని, అక్షమ్మ, సుజాత, నందిని పాల్గొన్నారు.



స్వామివారి పల్లకీ సేవలో పాల్గొన్న భక్తులు

అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యాన్ని సహించం

కృష్ణా: గ్రామ పంచాయతీకి కేటాయించిన నిధులను సకాలంలో అభివృద్ధి పనులకు ఉపయోగించుకోవాలని, లేని పక్షంలో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని ఎంపీపీ పూర్ణిమపాటిల్ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ పూర్ణిమపాటిల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆయా శాఖల అధికారులతో గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై చర్చించారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యురాలు అంజనమ్మ పాటిల్, వైస్ ఎంపీపీ ఈశ్వరప్పగౌడ, ఎంపీడీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సురేష్, ఏపీఓ యాదవరాజ్, ఏఓ సుదర్శన్‌గౌడ్, సర్పంచ్‌లు, లక్ష్మీనారాయణ, రాధామహాదేవ్, మహాదేవమ్మ, శివప్ప, రామకృష్ణాదణి, ఎంపీటీసీ సభ్యులు నాగప్ప, లక్ష్మీనారాయణ, వెంకటేష్, రాంచందర్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

నారాయణపేట రూరల్: ట్రాఫిక్ నిబంధనలు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని సీఐ రవిబాబు అన్నారు. గురువారం పట్టణంలోని వివిధ చౌరస్తాలో ఆయన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా నంబర్‌ప్లేట్ లేని వాహనాలను గుర్తించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనం నడిపే సమయంలో హెల్మెట్, సీటుబెల్టును తప్పనిసరిగా ఉపయోగించాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు, పాల్గొన్నారు.

తిమ్మప్పస్వామి జాతర ఏర్పాట్లు పరిశీలన

మండలంలోని ఎక్లాస్‌పూర్ తిమ్మప్పస్వామి జాతర ఏర్పాట్లను సీఐ రవిబాబు గురువారం పరిశీలించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉందని దీనికి అనుగుణంగా సౌకర్యాలు కల్పించాలని పంచాయతీ అధికారులను కోరారు. అదే విధంగా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వాహనాల రాకపోకలు, పార్కింగ్‌కు అవసరమైన స్థలాన్ని సిద్ధం చేయాలని ఎస్ఐ సురేష్‌కు సూచించారు. భద్రతా చర్యల్లో ఎలాంటి రాజీ పడరాదని, దర్శన సమయంలో భక్తులకు ఇబ్బంది కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.



జాతర ఏర్పాట్లు పరిశీలిస్తున్న సీఐ

నూతన కలెక్టర్‌కు పుష్పగుచ్ఛంతో స్వాగతం

మక్తల్: మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జి.రవికి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీబీ చైర్మన్ నిజాంపాషా పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అదే విధంగా ఇక్కడ కలెక్టర్‌గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న కలెక్టర్ వెంకట్రావ్‌కు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగులకు ఉద్యోగరీత్యా బదిలీలు సాధారణమని తెలిపారు.



పుష్పగుచ్ఛం అందజేస్తున్న నిజాంపాషా